నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం, 30 జూన్ 2025

8 పేజీలు







## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో జిల్లా నేతలు

**- 2 నుండి నెల రోజుల పాటు ఇంటిఇంటికి వెళ్లాలని సిఎం ఆదేశం**



**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన నారా లోకేష్ నేతృత్వంలో ఆదివారం జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఏలూరు జిల్లా నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారధి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్,బడేటి రాధాకృష్ణయ్య, మద్దిపాటి వెంవటరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరంజనేయులు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యాం చంద్ర శేషు,మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జులై 2వ తేదీ నుంచి నెలరోజుల పాటు బూత్ లెవెల్ నుంచి మంత్రులు వరకు ప్రతి ఒక్కరు ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం చేయండి

**– టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్నసందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరి లోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీల తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎంపీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుటుంబ సాధికార సారథి నుంచి ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యుడు

- తరువాయి 2లో..

## నేడు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 30వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా కలెక్టర్ కార్యాలయం,డివిజన్,మునిసిపల్,మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారు లు ఈవిషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు.

- తరువాయి 2లో..

## బాబు,పవన్,జగన్ బిజెపి తొత్తులు

**– డబుల్ ఇంజన్ పాలన పేరుతో మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం**

**– పోరాటం చేయగల చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి మాత్రమే ఉంది– పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** బీజేపీ ప్రజావ్యతిరేక పాలనను ఎదుర్కొనే ధైర్యం కలిగిన పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని రాష్ట్ర ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోఆదివారం జరిగిన పార్టీ బలోపేతం సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బాబు, పవన్, జగన్ బీజేపీకి తొత్తులుగామారిరాష్ట్ర ప్రయోజనాల ను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం పూర్తి, రాజధాని సమస్యలపై బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం వీరికి లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర జీవనాడిగా మారిందని, అయితే బీజేపీ ఎత్తు తగ్గించేందుకు కుట్ర చేస్తోందని, దీనిపై ఈమూడు పార్టీలు మౌనం వహించడం రాష్ట్ర ప్రజల పట్ల అవహేళన అని పేర్కొన్నారు. పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీనికాదని,రైతులకు, మహిళలకు చేసిన హామీలను అమలు చేయడంలో కూటమి పూర్తిగావిఫలమైందనిఆమె అన్నారు. డబుల్ ఇంజన్ పాలన పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసం మాత్రమే చేసిందని,గ్యాస్ సిలిండర్ ఒక్కటిచ్చి అన్ని హామీలు నెరవేరినట్టు నాటకం ఆడుతున్నారని షర్మిల విమర్శించారు. మహిళా శక్తి,తల్లికి వందనం వంటి పథకాల అమలులో విఫలమై, ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఏడాది పాలనలోనే 1.5 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల బాటలోకి నెట్టిందని ఆరోపించారు. రాష్ట్ర సమస్యలు పరిష్కరించగల శక్తికాంగ్రెస్‌దే అని, ప్రజల తరుపున కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయగల చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని వైఎస్ షర్మిల అన్నారు. త్వరలోనే

- తరువాయి 2లో..

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ..

**– మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం 30వ తేదీ మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూన్ 30వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం

- తరువాయి 2లో..

# అర్హులందరికీ రేషన్ కార్డులు

## తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ



నర్సాపురం,మేజర్‌న్యూస్ : అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయవలసిందిగా జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని ఆ దిశగా కార్డులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ఇప్పటివరకు 41వేల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా 270 కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. ఒక కార్డు లో నుంచి మరొక కార్డు లోకి మార్చాలని దరఖాస్తు చేసుకున్న వారందరిని మార్పులు చేర్పులు చేయటం జరిగిందన్నారు. 4,783 మందిని కార్డులలో కొత్తగా చేర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు రాగానే లబ్ధిదారులకు కార్డులను అందజేస్తామని తాసిల్దార్ తెలిపారు. కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి నిర్దేశిత గడువు లేదని, కొత్త రేషన్ కార్డు కావలసినవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు .గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ చేసుకోవాలని తాసిల్దార్ కోరారు.

# జనసేనలో చేరిక



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక బెండపూడి వారి వీధికి చెందిన సమ్మెట శ్రీలేఖ, రంగనాయకమ్మ జనసేన పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి రెడ్డి అప్పల నాయుడు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## పేకాట శిబిరాలపై దాడి : 10మంది అరెస్ట్

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి నరసింగపాలెం,కనసానపల్లి గ్రామాలలో ఆదివారం పేకాట ఆడుతున్న శిభిరాలపై పోలీసులు దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుండి రూ.7200లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు.ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కనసానపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురుని,వారి వద్ద రూ.3050లు, నరసింగపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురుని అరెస్టు చేసి, వారివద్ద నుండి రూ.4150లు స్వాధీనం చేసుకొనినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'సంవిధాన్ హత్య దివస్ 'ఎమర్జెన్సీ బ్లాక్ డే'



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ హత్య దివస్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన రోజుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిజెపి గూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.

స్థానిక భీమవరం రోడ్డులోని జిఎంఆర్ గ్రంధి మాణిక్యాలరావు కళాశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించి అరాచకాలుకు పాల్పడిన సంఘటనలకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించడం జరుగుతుం దన్నారు. నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, తుమరాడ చిన్న వక్తలుగా పాల్గొని ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను వివరిస్తారన్నారు.

# ముమ్మరంగా వరి సాగు పనులు



**ఇరగవరం,మేజర్‌న్యూస్** :ఉభ యగోదావరి జిల్లాల్లో వరిసాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.13325ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు ఈ సార్వసాగులో ఎం.టి.యు-



1318,పి.ఎల్.ఎ-1100 ,స్వర్ణ, వరి వంగడాలు అధికంగా వినియోగిస్తున్నారు.85 శాతం వరినాట్లు పనులు పూర్తిచేశారు. సార్వసాగుకు వాతావరణం అనుకూలంగా ఉన్నందున త్వరగా వరి నారు పూర్తిచేసి నాట్లు పూర్తి చేయాలని ఇరగవరంవ్యవసాయధికారి ఏ.వై.రాఘువేంద్ర రావు చెప్పారు.జులై 5తేదీ లోపు వరి నట్లు పూర్తి చేయాలనీ చెప్పారు. సార్వా సాగులో ఎండకు తెగులు ఎక్కువగా విజరుంభిస్తుందని దీని నివారణకు వీలైనంత వరకు నత్రజని ఎరువులు వాడకం ఆపాలని తెలిపారు.రైతులందరు పంట నమోదు పూర్తిచేసుకోవాలని సూచించారు. అకాల వర్షకాలం వర్షల తీవ్రత ఎక్కువగా ఉండి పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం చేయండి

మొదటిపేజి తరువాయి

కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీ కోరారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఎంపీ సూచించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని ఎంపీ తెలిపారు. దీని వల్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల పనితీరు పార్టీకి తెలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. నెల రోజుల పాటు విధిగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగస్వాములు కావాలని ఎంపీపుట్టా మహేష్ కుమార్ కోరారు.

# నేడు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్

మొదటిపేజి తరువాయి

అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు,అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అర్జీలనమోదు,నమోదైన అర్జీల గురించివాట స్థితికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలియజేసారు.

# బాబు,పవన్,జగన్ బిజెపి తొత్తులు

మొదటిపేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లభిస్తుందని,కాంగ్రెస్ బలోపేతంకావడం ద్వారా ప్రజల హక్కులు సాధ్యమవుతాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలోపశ్చిమగోదావరి జిల్లా డిసిసి అధ్యక్షుడు హరి కుమార్ రాజు,జిల్లా ఏడు నియోజవర్గాల కోఆర్డినేటర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు కనుమూరి బాపిరాజు, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కేబీఆర్ నాయుడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల డిసిసి అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ..

మొదటిపేజి తరువాయి

నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.

# మాజీ ఎంపీ మాగంటి బాబు వితరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి మాగంటి బాబు స్థానిక 9వ వార్డు బాట గంగానమ్మ లే అవుట్ కాలనీకి చెందిన ఆ వార్డు ప్రధాన కార్యదర్శి నీరుకొండ రాము గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవనం సాగిస్తున్నారు. స్థానిక టిడిపి నాయకులు మాగంటి బాబు దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి రూ.50 వేలు చెక్కును పట్టణ నాయకులకు అందించి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. పట్టణ టిడిపి నాయకులు నీరుకొండ రాముకి యాభై వేల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,టిడిపి నాయకులు పెనుమర్తి రామ కుమార్, గుమ్మడి ప్రసాద్,బొబ్బర రాజ్ పాల్,చెరుకూరి శ్రీధర్,పదవ వార్డు కౌన్సిలర్ తెలగారపు జ్యోతి,సుంకర లక్ష్మణరావు,కరణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫౌండేషన్ విద్యార్థులకు వితరణ





**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్** : కలిదిండి మండలం భాస్కర్ రావు పేట గ్రామానికి చెందిన రేమిల్లి సుందర రావు ప్రభావతి కుమారులు సురేష్ కుమార్ సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యుల తరపున హ్యాండ్ ఇన్ హ్యాండ్ అనే ఫౌండేషన్ ద్వారా భాస్కర రావు పేట గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సుమారుగా 300 మంది విద్యార్థిని విద్యార్థులకు 3 లక్షల విలువైన వస్తువులు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ మేము చదువుకున్న ఈ స్కూల్లో మాకు ఉన్నంతలో పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు అందించడం మాకు సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది. అన్ని రంగాల్లో రాణించి దేశం గర్వించే విధంగా గొప్ప మేధావులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. టిడిపి నాయకుడు జోగిరాజు మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్నత కుటుంబాల వారు మన యొక్క స్కూల్ అభివృద్ధికి పాటుపడుతున్నారని పిల్లలు మంచిగా చదువుకొని అభివృద్ధి బాటలో పయనించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనందరావు వైస్ సర్పంచ్ మేరీ, సుబ్బరాజు, రంగరాజు,సుందర్రావు, సునీల్, చిన్నారావు, శ్రీను, వసంతరావు, ప్రభావతి,ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 1వ తేదీ నుంచి 3 నెలల పాటు జన సురక్ష పథకాలు

**– చిన్న ప్రీమియం – పెద్ద రక్షణ – అందరికీ వర్తిస్తుంది**

**ఏలూరు, మేజర్ న్యూస్** : జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సహకారంతో ఏలూరు జిల్లా వ్యాప్తంగా మూడు నెలల పాటు అర్హులందరికీ పూర్తి నమోదు కార్యక్రమ ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు వెయ్యి నుంచి 5వేల రూపాయల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు.చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడి, అతని జీవిత భాగస్వామి మరణించిన తరువాత,నామినీ 60 సంవత్సరాల వయస్సు వరకు సేకరించిన పెన్షన్ సంపదను అందు కుంటారన్నారు.18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులని ఆయన పేర్కొన్నారు.పిఎం సురక్ష బీమా యోజనఈ పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు 2 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.సంవత్సరానికి రూ. 20 ప్రీమియం మాత్రమేనని, 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు.పిఎం జీవన్ జ్యోతి బీమా యోజనలికింద 2 లక్షల రూపాయల జీవిత బీమా కవర్ మాత్రమేనని,వార్షిక ప్రీమియం సంవత్సరానికి కేవలం 436 రూపాయలు మాత్రమేనని తెలిపారు.18 నుండి 50 సంవత్సరాలవయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు పీఎంజేడీవై ద్వారా5ప్రయోజనాలు ఆయన వివరించారు.ఇది సాధారణ పొదుపు బ్యాంకు డిపాజిట్ ఖాతా అని,రెండు లక్షల రూపాయల అంతర్నిర్మిత ప్రమాద బీమా కవర్‌తో ఉచిత రూపే డెబిట్ కార్డు, 10 వేల రూపాయల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందవచ్చునన్నారు. అర్హత ఉన్న షరతులకు లోబడి ఉంటుందన్నారు.బ్యాంకు మిత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందన్నారు.

## న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడిని ఖండించిన విప్ 'బొలిశెట్టి '



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : హైదరాబాద్‌లో ఓ న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటనపై ఏపీ రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మహా న్యూస్' ప్రధాన కార్యాలయంపై దాడి చేశారు. కర్రలు,రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు,కార్ల లఅద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారనీ అన్నారు. కథనాలు, ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, ఖండన ద్వారా తెలియజేయవచ్చు కానీ ఈ విధంగా దాడి చేయడం విచారకర మన్నారు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు, ఇటువంటి దాడులు క్షమార్హం కాదు అని అన్నారు. మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నానీ అన్నారు.

# సిపిఐ ఏలూరు జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయండి



**ఏలూరు,మేజర్ న్యూస్** : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా రెండవ మహాసభల గోడ పత్రికను ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాగతంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి గ్రామ శాఖ నుండి జాతీయ సమితి వరకు నిర్వహించుకునే మహాసభలు ఏలూరు జిల్లాలో గ్రామ మండల శాఖల మహాసభలు పూర్తిచేసుకుని జిల్లా 2వ మహాసభలు జూలై నెల 5,6,7 తేదీలలో చింతలపూడి మండలంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయడానికి ఏలూరు ఏరియా నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు,సానుభూతి పరులు,కార్మిక, ప్రజా సంఘాల నుండి 5వ తేదీ జరిగే భారీ ప్రజా ప్రదర్శనలో అనంతరం జరిగే బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ దేశంలో ప్రజల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలను నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి కార్యవర్గ సభ్యులు భజంత్రీ శ్రీనివాస రావు, శాయన అభిలాష్ కుమార్,గొర్లి స్వాతి,కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు, గ్రంధి నాగ రవి కిషోర్, ఏ.సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు నుండి తరలిపోతున్న గురుకుల పాఠశాల



**పాలకొల్లు, మేజర్ న్యూస్**: మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్డు నందు 2018 వ సంవత్సరం నుండి నడుస్తోంది. అయితే కొన్ని కారణాలవల్ల ఈ గురుకుల పాఠశాలను యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి తరలిపోతుండంతో పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇతర జిల్లాల నుండి విద్యార్థులను గురుకుల పాఠశాలలో చదువుల నిమిత్తం చేర్పిస్తారు. పట్టణంలో ఉండటం వల్ల ఇతర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు వారి తల్లిదండ్రులను రావడానికి అనుకూలంగా ఉంటుందని, గ్రామాల్లో పెట్టడం ఇతర ఊర్లకి వెళ్లాలంటే సెలవు దినాల్లో చాలా ఇబ్బందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విద్యా హక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలి : సిపిఎం

**ఏలూరు,మేజర్ న్యూస్** : విద్యాహక్కు చట్టం జిల్లాలో అమలుకు ఉన్నతాధికారులు తగిన విధంగా కృషి చేయాలని, చట్టాన్ని జిల్లాలో అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేశారు.విద్యాహక్కు చట్టం జిల్లాలో అమలుకు దూరంగా ఉంటుందని విమర్శించారు.ఈ చట్టంలోని 12 –1సి సెక్షన్ ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25శాతం సీట్లను పేద కుటుంబాలకు చెందిన బాలలకు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి,అనాధ బాలలకు తదితర కేటగిరీల వారికి కేటాయించాల్సి ఉందని తెలిపారు.ఈ విధంగా చేర్చుకున్న బాలలకు పట్టణ ప్రాంతాల్లో 8 వేల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో 6,500 చొప్పున ప్రభుత్వమే రుసుము చెల్లించేలా ఈ చట్టం నిర్ధారించిందని తెలిపారు.2025 – 26 విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటో తరగతిలో ఉచిత సీట్లను భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన జిల్లాలో ఇప్పటివరకు పెద్దగా అమలైన దాఖలాలు లేవని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వము నుండి పాఠశాలల మెయింటినెన్స్ కోసం కొంత సొమ్ము జమవుతుందని ఒకపక్క ప్రభుత్వం చెబుతున్న అక్కడక్కడ ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు.

### 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి




**ఏలూరు, మేజర్ న్యూస్** : జులై 9వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి పిలుపు ఇచ్చింది.ఆదివారం ఉదయం స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఏరియా అధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు అధ్యక్షతన ఏరియా సమితి సమావేశం జరిగినది.ఈ సమావేశంలో కృష్ణమాచార్యులు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మే 20వ తేదీన జరగవలసిన దేశవ్యాప్త సమ్మె దేశంలో యుద్ధ వాతావరణం వల్ల వాయిదా పడిందని గుర్తు చేశారు. తిరిగి ఆ సమ్మె జూలై 9వ తేదీన జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత స్వాతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగ లోకి తొక్కి 4లేబర్ కోడ్లుగా మార్చిందని అన్నారు. ఈ సమ్మెలో రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి ఏ.అప్పలరాజు,జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు,జిల్లా నాయకులు పి కిషోర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో బరగడ పోతురాజు,ఎలగాడ శివకుమార్ , పుప్పాల శ్రీనివాస్, బోడెం వెంకట్రావు, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దళిత క్రైస్తవుల 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయాలి




**ఏలూరు, మేజర్ న్యూస్** : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీ సోమవారం జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు పిలుపునిచ్చారు. విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని దళిత క్రైస్తవులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇజ్రాయిల్ పేట బాబు జగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1956లో సిక్కు మతం తీసుకున్న దళితులకు ఎస్సి హోదా ఇచ్చారని, 1990లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం దళిత బౌద్ధులకు ఎస్సి హోదా కల్పించారని అదేవిధంగా అప్పుడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 1996లో దళిత క్రైస్తవ ఎస్సి హోదా కల్పిస్తామని పార్లమెంట్లో బిల్లు పెట్టి సాంకేతిక లోపాలని నిలిపివేశారని అన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు దళిత క్రైస్తవులకు ఎస్సిహోదా కల్పించలేక పోయారని, కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని ఇజ్రాయిల్ పేట బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు జుంజు మోజస్ అన్నారు బీరపోగు యోహాను సిటీ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ క్రైస్తవులపై మతబోధలపై దాడుల అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పాల్‌రాజ్, బొప్పిడి సతీష్,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు కఠినమైన చట్టాలు చేయాలి




**ఇరగవరం,మేజర్‌న్యూస్** :మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలపై ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు చేయాలని ఐ. ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు ఏలూరి అశోక్ కుమార్ డిమాండ్ చేసారు. కలకట్టలో న్యాయవిద్యార్థిపై జరిగిన సామూహిక హత్యాచారం ను అయన తీవ్రంగా ఖండించారు. దీనికి నిరసనగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మహిళ అయినా ఇటువంటి తీవ్ర సంఘటలకు పాల్పడుతున్న చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. గతంలో ట్రైని డాక్టర్‌పై అత్యాచారం జరిగిన సరియైన విధంగా స్పందించకపోవడం వల్లే ఇటువంటి అఘాయిత్యాలు పునరావృత్తం అవుతున్నాయని విమర్శించారు. ఈ అత్యాచార ఘటనలో తృణముల్ కాంగ్రెస్ కు చెందిన నాయకుల హస్తం ఉండటంవల్ల నిందితులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. నిందుతులకు అత్యంత కఠిన శిక్షలు వేయాలని కోరారు. మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించేవిధంగా చట్టాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తణుకు బార్ అసోసియేషన్ కార్యదర్శి చోడే గోపి, ఐ. ఏ. ఎల్ జిల్లా నాయకులు ఆకాశపు బాలరాజు, కొండా శ్రీనివాస్, అడబాల దుర్గ ప్రశాంతి, న్యాయవాది కామర్సు కిరణ్మయి, బార్ లేడీ రీప్రజెంటివ్ షేక్ మోతి, వెంకన్నబాబు, కామాక్షి రవిసిన్హా,మద్దింశెట్టి వెంకటేష్, దుర్గ భవాని, లక్ష్మి దుర్గ, వెన్నాపు సుష్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ అధ్యక్షుని పుట్టినరోజు వేడుక



**నరసాపురం,మేజర్‌న్యూస్**: వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామనబాల సత్యనారాయణ( బుజ్జి) పుట్టినరోజు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆపార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు, అంకితభావానికి సత్యనారాయణ నిదర్శనంగా ఉన్నారని అన్నారు. పార్టీ పట్ల విధేయతగా వ్యవహరిస్తూ, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ప్రసాద రాజు అన్నారు. ఈ సందర్భంగా కేకుకట్ చేయించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మాజీ జడ్పిటిసి చాగంటి సత్యనారాయణ, పిడి రాజు, వై కే ఎస్, కావలి నాని తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ యూనిట్ 2025–26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవం ఆదివారంగుర్వాయిగూడెంలోని నూతన కమ్యూనిటీ హాల్లో జరిగింది.మానవత అధ్యక్షులు అయినాల వెంకట రమణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు పాల్గొన్నారు. నూతన కార్యవర్గంతో జిల్లా మానవత అధ్యక్షులు దేవినేని భాస్కరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశమును మహంకాళి రంగ ప్రసాద్ నిర్వహించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు జెట్టి గురునాధ రావు,టిడిపి నాయకులు పెనుమర్తి రామ్ కుమార్,బీజేపీ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, ఎల్ఐసి కృష్ణమూర్తి గుర్వాయిగూడెం సర్పంచ్ సత్యవేణి,మండల టిడిపి అధ్యక్షులు సాయిల సత్య నారాయణ,పరిమి సత్తిపండు, చావా రమేష్ బాబు, సమన్వయ కర్త, జిల్లా నూతన అధ్యక్షులు కెండేపు సూర్య నారాయణ, ఏలూరు జిల్లా కన్వీనర్ రత్నాకర్,సుధా తదితరులు ప్రసంగించారు.

– మానవత నూతన కార్యవర్గం –మానవత నూతన కార్యవర్గం అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ, కార్యదర్శి తుట్టిగుంట మధు కుమార్, కోశాధికారి ఇమ్మంది మురళీ మాధవరావు,ఉపాధ్యక్షులు గంధం గోపాలకృష్ణ ,సంయుక్త కార్యదర్శి బేత రమేష్,ఈసీ వివిధ విభాగాలకు మాతంశెట్టి నాగేశ్వర రావు,దల్లి అప్పలరెడ్డి,తన్నీరు రామకృష్ణ,దారా సురేష్ గుప్తా,గద్దె సత్యనారాయణ,మండపల్లి అన్నయ్య ఎన్నికయ్యారు

## డిఎం అండ్ హెచ్ఓలకి ఎన్‌జిఓల కృతజ్ఞతలు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : స్థానికి డిఎంహెచ్ఓ కార్యాలయంలో సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న గ్రేడ్ 3 ఎఎన్ఎంఎస్‌కి ఎంపిహెచ్ ఎ (ఎఫ్) గా పదోన్నతులు కల్పిస్తూ 256 మందికి ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా ఏలూరు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ ఆర్.మాలిని,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ గంగా భవానిని ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ పక్షాన గ్రేడ్ 3 ఎఎన్ఎంఎస్ తో కల్సి పుష్పగుచ్చాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కార్యదర్శి నెరుసు వెంకట రామారావు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ,వార్డ్ సచివాలయ వ్యవస్థ లో పనిచేస్తున్న ఎఎన్ఎంఎస్‌కి పదోన్నతులు విషయంలో ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి డిఎంహెచ్ఓ కి ఆదేశాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరాహ అలంకరణలో జగన్నాథుడు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్**: లక్ష్మీపురం సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో జగన్నాథ రథయాత్ర ఉత్సవములు అత్యంత వైభవ ముగా నిర్వహిస్తు న్నారు. ఉత్సవాలలో భాగముగా 3వ రోజు వరాహ అలంకరణలో భక్తులకు జగన్నాథుడు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పూజారి గోపి మాట్లాడుతూ వరాహ స్వామి భూమిని రక్షించినట్లు చెబుతారు. కాబట్టి ఈ అలంకరణను శక్తి, రక్షణ మరియు శ్రేయస్సుతో ముడిపడి ఉంటుందని,ఇది హిందూమతంలో ఒక ముఖ్యమైన ఆచారం.ఇది భక్తులకు దైవిక ఆశీర్వాదనాలను పొందేందుకు అవకాశం కల్పిస్తుంది అన్నారు.

# అప్పనవీడులో కోడి పందాల శిభిరంపై దాడి



**పెదపాడు,మేజర్ న్యూస్** : నూజివీడు డిఎస్పి కెవివిఎన్‌వి ప్రసాద్,పెదవేగి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ సిబ్బందితో కలిసి ఆదివారం మండలంలోని అప్పనవీడు గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై దాడులు నిర్వహించారు.

ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3,500నగదు,2 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూఎవరైనాఅసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని, మీ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఆ సమాచారాన్ని ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు గాని డయల్ 112కు గాని సమాచారం అందించిన ఎడల వెంటనే చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

# పెంటపాడు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా జయబాబు



పెంటపాడు,మేజర్న్యూస్ : పెంటపాడు గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా బర్ల జయబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయబాబు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.పార్టీఏబాధ్యత అప్పగించిన నెరవేరుస్తా నని ఆయన హామీ ఇచ్చారు. ఎంపిటిసి సభ్యులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ పెంటపాడుపంచాయతీలో ఏడవ వార్డు సభ్యులుగా ఉంటూ తన వార్డులోనే కాకుండా ప్రతి వార్డులోనూ తిరుగుతూ ఏవార్డులో సమస్యలైన తన సమస్యగా తీసుకొని ముందుండే వ్యక్తి జయబాబు అని,గతంలో స్కూలు పిల్లలకు పాఠ్యపుస్తకాలు, పాఠశాలకు సంబంధించి కుర్చీలు బహుకరించి తన మానవతాన్ని చాటుకున్నారని అన్నారు. తన వార్డులో పారిశుద్ధ్యం,వీధిలైట్లు తదితర సమస్యలపై తనదైన శైలిలో పంచాయతీ బాడీ మీటింగ్లో తన వాణి వినిపిస్తారన్నారు.పార్టీలో కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తనవంతుగా ఆర్థిక సహాయం చేయడంలో ముందుండే వ్యక్తి జయబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉండ్రాజవరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్య సంస్థల్లో విద్య హక్కు చట్టం అమలు చేయాలి ..

### – జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్



పాలకొల్లు,మేజర్ న్యూస్: విద్య హక్కు చట్టం అమలు చేయాలని,ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో కాలేజీలలో,ఫీజులు నియంత్రించాలని,ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో విద్యను వ్యాపారంగా చేయకూడదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ అన్నారు. యూనిఫార్మ్స్ అమ్మకూడదు సాక్షులు బెల్టులు అమ్మకూడదు బుక్స్ నోట్బుక్స్ అమ్మకూడదు అని,ఈ ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కలిగి ఉండాలి అని కోరారు.విద్యార్థులు తల్లిదండ్రులు మధ్యతరగతి కార్మికులకర్షకుల కుటుంబాలు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్ని జీవోలు ఇచ్చినా వాటిని ప్రైవేటు పాఠశాలల్లో,కళాశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు వాటి ఫలాలు అందడం లేదు అని అన్నారు.ఇప్పటికైనా ప్రవేటు విద్యా సంస్థలు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోలను గౌరవించి వాటిని అమలు చేయాలని లేనియడల అటువంటి ప్రైవేటు విద్య సంస్థలపై ఉధృతమేన ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ రాజకీయ రిజర్వేషన్లు ఏ.బి. సి.డి లుగా జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,

# నార్నిమెరకలో వైసిపి గ్రామ సభ



యలమంచిలి,మేజర్న్యూస్ : మండలంలోని నార్నిమెరక గ్రామంలో ఆదివారం వైసీపీ గ్రామ సభ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ నేతృత్వంలో పార్టీ బలోపేతం,పార్టీ విధానాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, గొల్లపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ల సాంబార్ అధ్యక్షులు కౌరు గోపి, చల్లా విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ ఇసుకపల్లి శ్రీధర్ వర్మ, సర్పంచ్ గడిగంట మహేష్, లక్మణరావు, వడ్డీ వసంతం ఉపసర్పంచ్లు వడ్డి శేఖర్, పి.రాంబాబు, గుర్రాల వెంకట రావు, జడ్డు నాగరాజు,వలవల దార్మారావు, కొంబత్తుల దుర్గ ప్రసాద్, వీర ఉమాశంకర్, జి. సురేష్, కుక్కలబాలచంద్రన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం




### – భీమవరంలో త్వరలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రి

భీమవరం,మేజర్న్యూస్ : భీమవరం లయన్స్ క్లబ్ 2025–26 సంవత్సరం కుగాను నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ప్రెసిడెంట్ గా బోండా రాంబాబు, సెక్రటరీ అల్లు తులసి ప్రసాద్, కోశాధికారి కనగర్ల రామకృష్ణ, జోన్ చైర్మన్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కో ఆర్డినేటర్ పేరిచర్ల మూర్తిరాజు, వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ నాగేశ్వరరావు, గోపిశెట్టి మురళీ కృష్ణారావు, క్లబ్ అడ్మినిస్టేటర్ నందమూరి రాజేష్, సర్వీస్ ఛైర్మన్ సరోజని మహ్మద్, మార్కెటింగ్ చైర్మన్ నారేడిమిల్లి మహేష్ కుమార్, పేరిచర్ల కృష్ణంరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆకుల శేషసాయి మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.క్లబ్ ఇంటర్నేషనల్ కన్వీనర్ చిలువూరి కృష్ణంరాజు మాట్లాడుతూ త్వరలో భీమవరం నియోజకవర్గంలో లయన్స్ ఉచిత కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తామని, రెండు ఏళ్లలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ బోండా రాంబాబు, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ ఆర్వీ సూర్యనారాయణ రాజు,యిర్రింకిసూర్యారావు,గాదిరాజు సుబ్బరాజు,వబిలి శెట్టి కనకరాజు,వేగిరాజు విశ్వనాథ రాజు,ఎస్ కృష్ణంరాజు,కారుమూరి సత్య నారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఓలేటిశ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పులవర్తి రామకృష్ణ,సుభద్ర దేవి,పలివెల సురేంద్ర,అరవ వరప్రసాద్, కోయ కిశోర్,కొమ్ముల మురళీ, పేర్ని సుబ్రమణ్యం, డిఎన్నార్అధ్యక్షులు,ఉపాధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, గోకరాజు పాండు రంగరాజు, ఆదిత్య కృష్ణంరాజు, రాంబాబు పాత మిత్రులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య ఉద్యోగుల బిల్లులు వెంటనే చెల్లించాలి




ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు,మెడికల్ బిల్లులు,లీవ్ ఎన్ కాస్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిమాండ్ చేసింది.ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో మున్సిపల్ ఉద్యోగుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నందు పారిశుధ్య విభాగం లో పనిచేస్తున్న 140 మంది పర్మినెంట్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు,మెడికల్ బిల్లులు,లీవ్ ఎన్ కాస్మెంట్ తదితర బిల్లులు 3 సంవత్సరాల నుండిబకాయిలు ఉన్నాయన్నారు.వీరిలో చాలామందికి మూడు సంవత్సరాల నుండి ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు (6,12,18,24), బకాయిలు, 9 నెలల నుండి మెడికల్ బిల్లులు,గత రెండున్నర సంవత్సరాల నుండి చనిపోయిన,రిటైర్మెంట్ అయిన వారికి రావలసిన లీవ్ ఎన్ కాస్మెంట్ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదన్నారు.ఉద్యోగులు వారికి రావలసిన బకాయి బిల్లుల కోసం ఆఫీస్ చుట్టూ పదేపదే తిరుగుతున్న సాంకేతిక కారణాలు చెబుతూ చెల్లించడం లేదని అన్నారు.కాబట్టి పారిశుధ్య ఉద్యోగులకు రావలసిన బకాయి బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర ఉపాధ్యక్షులు బంగారు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగినది సభ్యులు హేడారి వం,ఏ ప్రసాదు ,పొద్దుటూరి సురేష్ ,పుచ్చ శంకర్ ,బంగారు లక్ష్మీ ,అర్జీ సత్యవతి, మాడుగుల భవాని,తోటశాంతితదితరులు పాల్గొన్నారు.

# ఏడువారాల ప్రదక్షిణ ఏర్పాట్లపై ఇఓ,సి.ఐ పర్యవేక్షణ



పాలకొల్లు, మేజర్ న్యూస్: ఏడుసోమ వారాల శ్రీక్షీర రామలింగేశ్వ ర స్వామి దేవస్థానంలో జరు గుతున్న కార్య క్రమాన్నికి భక్తుల పెద్దసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్రావు, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్పోలీస్ కోలా రజిని కుమార్ ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్కు నియమ నిబంధనలు పాటించే విధంగా భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకునేందుకుఆయనసిబ్బందితోమాడవీధులను పరిశీలించారు.

# అగ్ని బాధితునికి అండగా అంబుల వైష్ణవి



ముదినేపల్లి,మేజర్న్యూస్ : గ్యాస్ సిలిండర్ పేలిఇల్లు మొత్తం కాలిపోయి రోడ్డున పడిన కుటుంబానికి అండగా నేను ఉన్నాను అంటూ అంబుల వైష్ణవి ముందుకు వచ్చి సహాయం చేశారు. ముదినేపల్లి మండలం వనుదురు గ్రామానికి చెందిన అల్ల వీరుడు 80 సంవత్సరాల వృదుడు తన ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయి నిరశ్రాయుడుగా మిగిలారు.

ఈవిషయాన్నితెలుసుకున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తక్షణ సహాయం కింద వెంటనే తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా 5వేల రూపాయలు నగదు,నిత్యావసర సరుకులు అందించారు.

# మను సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలి







**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**– చించినాడ అమరులకు ఘన నివాళులర్పించిన నేతలు**

**యలమంచిలి,మేజర్న్యూస్:** రానున్న రోజుల్లో ప్రజలంతా మను సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటంచేయాలని సిపిఎంపార్టీరాష్ట్ర కార్యదర్శివి. శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని చించినాడలో ఆదివారం సాయంత్రం అమరవీరుల 75వ వర్ధంతి సభనునిర్వహించారు. సభాధ్యక్షులు కానేటిబాలరాజు అధ్యక్షతన జరిగినసభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడుదేశంలో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ప్రజలంతా తమకిష్టమైన మతాన్ని ఆచరిస్తూ వస్తుండే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మనువాద విధానాన్ని అమల్లోకి తెస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని వెనుకుండి ఆర్ఎస్ఎస్ నడిపిస్తుందన్నారు.వేల కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుని ఎగ్గొడుతున్న వారిని ఈప్రభుత్వం చూచి చూడనట్లు వదిలేస్తుందన్నారు. ఒక దళితుడు ఏదో చిన్న తప్పు చేస్తే మాత్రం రోడ్లపై విచక్షణా రహితంగా కొడుతున్నారన్నారు. ఎందుకని ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న వారిని కొట్టడం లేదని మండిపడ్డారు. మారాల్సింది ప్రజలు కమ్యూనిస్టులు కాదు ముందు సీఎం చంద్రబాబు మారాలన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించడం కాదు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు.నెరవేర్చాలన్నారు. తొలుత చించినాడ అమరుల చిత్రపటాల కు, ఆర్ఎస్, సూర్యనారాయణ రాజు చిత్రపటాలకు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేతా సూర్యారావు రచించిన 'చించినాడ చరిత్ర' పుస్తకాన్ని శ్రీనివాసరావు ఆవిష్కరించారు.సభలో సిపిఎం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు బి బలరాం, రాష్ట్ర నాయకులు సీతారాం,జిల్లా కార్తి కార్యదర్శి జె.ఎన్.వి. గోపాలన్ తదితరులు మాట్లాడారు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్వల్లి చైతన్య ప్రసాద్ ఆలా పెంచిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కార్యదర్శి అరట్ల కట్ట రవి,చింతకాయల బాబురావు,జక్కం శెట్టి సత్యనారాయణ,గీతా గోపాలన్, పొగాకు నారాయణరావు పూర్ణ,మాజీ ఉప సర్పంచ్ రుద్రరాజుసత్యనారాయణ రాజు చిన వర్మ, తెన్నేటి శివాజీ, స్టాలిన్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, సాగర్,నాయకులు కార్యకర్తల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహా న్యూస్ ఛానల్ పై దాడిని ఖండించిన కొత్తపల్లి




**నరసాపురం,మేజర్న్యూస్:** హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని మాజీమంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఖండించారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు.

న్యూస్ ఛానల్లు కానీ, పత్రికలు కానీ కొన్ని వార్తలను ఊహా గానాలుగా, లేక కొంతమంది చెప్పిన సమాచారం మేరకు ప్రచారం చేస్తారని, ఆ వార్తలలో వాస్తవం లేకపోతే, లేక వ్యక్తులకు గాని, సంస్థలకు గాని నష్టం జరిగేలా ఉంటే న్యాయబద్ధంగా వెళ్లాలి గాని దాడులు చేయటం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు దురదృష్టకరమన్నారు. దాడులు వెనుక ఉన్న వ్యక్తులు గాని, రాజకీయ పార్టీలు గాని మహా న్యూస్ ఛానల్ కు క్షమాపణలు చెప్పి సమస్యను పరిష్కరించాలన్నారు.ఇలా దాడులు చేసుకుంటూ పోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదని సుబ్బారాయుడు అన్నారు.

# నేడు కైకలూరులో జాబ్ మేళా



**కైకలూరు, మేజర్న్యూస్ :** యువతకు ఉపాధి ధ్యేయంగా ప్రత్యేకంగా రూపొందించిన రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ ప్రభుత్వ సంస్థలు ఒకేచోట నేరుగా అభ్యర్థులతో ముఖ ముఖి ఇంటర్వ్యూ నిర్వహిస్తాయి. శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సూచనలతో కైకలూరుప్రభుత్వ జూనియర్ కళాశాల, నందు ఈ నెల 30వ తేదీ సోమవారం జాబ్ మేళను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.జితేంద్ర ఆదివారం తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్ నందు సుమారు 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటరని 705 మంది నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ జాబ్ మేళాకు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,డిగ్రీ,(డి/బి/ఏమ్) ఫార్మసీ,యమ్.బి.ఎ,పి.జి, బి.టెక్ వంటి విద్యార్హతలు ఉండి 18-35 సంవత్సరాల వయసు గల వారు అర్హులని తెలియజేశారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ జీరాక్స్ లతో హాజరు కావాలని కోరారు.

# రూ.2.5 లక్షల ఎల్ఓసిని బాధితునికి అందజేసిన విప్ శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందనిఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం 15వ వార్డు సవిత్ర పేటకు చెందిన సమయం జయవిష్ణు బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం వారి కుటుంబ సభ్యులు 15 రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యేని కలవగా సీఎం సహాయనిధి నుండి రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుని తండ్రికి బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా ఎల్ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసి ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి, వార్డు ఇంచార్జ్ అడబాల రామారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రామారావు, వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, బైనపాలేపు ముఖేష్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్,గుండుమొగుల సురేష్, అడబాల నారాయణమూర్తి, మద్దాల మణికుమార్, అడబాల మురళి, అడ్డగర్ల సూరి, యాంత్రపాటి రాజు, చాపల రమేష్, గట్టిం నాని, కామిశెట్టి శ్రీను, కాజులూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థకు చిన్న,మధ్య తరహా పరిశ్రమలు వెన్నెముక



ఏలూరు,మేజర్న్యూస్ : స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం అంతర్జాతీయ చిన్న మధ్యతరగతి పరిశ్రమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సి మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న మధ్య తరగతి పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉద్యోగాల కల్పన, ప్రాంతీయ అభివృద్ధి, నూతన ఆవిష్కరణకు ఇది ప్రధాన ఆధారంగా నిలుస్తోందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రజెంటేషన్ లో పేపర్ బోట్ ఇటువంటి విజయవంతమైన చిన్న మధ్య తరహా పరిశ్రమల కథనాలను విశ్లేషించడం తోపాటు యువ పారిశ్రామి కవేత్తలకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ ప్రోత్సాహక పథకాలపై వివరంగా చర్చించారు. నిర్వాహకులు మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి పి విజయలక్ష్మి, అధ్యాపకులు హెప్సిబాను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల ఇతర అధ్యాపకులు అభినందించారు.

# పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజల ఆకాంక్ష

**– జనసేన విస్తృత స్థాయి సమావేశంలో ఏలూరు ఇన్చార్జ్ రెడ్డి అప్పల నాయుడు**




**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కీలక అంశాలపై చర్చ నిర్వహించారు. సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై జరిగిన ఈ సమాలోచన సమావేశానికి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పల నాయుడు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినతరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ సమర్థతతో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకెళుతోంది. సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అనే మూడు ప్రధాన దిశల్లో ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. ఏలూరులోని 50 డివిజన్లలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారు

.లోటుపాట్లు ఉంటే సమన్వయంతో సరిచేసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ సమావేశానికి మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జనసేన నాయకుడు నారా శేషు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,డివిజన్,బూత్ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.